




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | సోమవారం 21, జులై 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


## దేశానికి జాతీయ భాష అవసరం లేదు

### కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



అక్షర విజేత, హైదరాబాద్:

భారతదేశానికి జాతీయ భాష అవసరం లేదని, హిందీని తమపై రుద్దకూడదని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారిన హిందీ భాషా అంశంపై ఆయన మాట్లాడారు. జైపూర్‌లో జరిగిన టాక్ జర్నలిజం 2025లో భాగంగా జరిగిన చర్చలో భాష విషయంలో గట్టి వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కేటీఆర్, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి జాతీయ భాష గురించి అడగగా హిందీ జాతీయ భాష కాదని, భారతదేశంలో అనేక అధికారిక భాషలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు.

## అమరావతి రైల్వేలైనుకు కసరత్తులు



### భూ సేకరణకు నోటీసు

అక్షర విజేత, వెలగపూడి

ఏపీ రాజధాని అమరావతి రూ.2,047 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అమరావతి రైల్వేలైన్ భూ సేకరణకు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కొప్పురావూరు రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ సేకరణపై అభ్యంతరాలుంటే తెలపాలని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. భూసేకరణకు అభ్యంతరాలు ఉంటే, జూలై 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ధ్రువపత్రాలతో హాజరవ్వాలని గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ నోటీసులు జారీ చేశారు.

## దారుణ ఘటన.. ఏఎస్ఐని చంపిన ప్రియుడు



అక్షర విజేత, హైదరాబాద్:

ఆమె అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్, అతడేమో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్.. నాలుగు సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నారు. కొంతకాలంగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతుండగా శుక్రవారం రాత్రి ఆగ్రహం పట్టలేక ప్రియుడు ఆమె గొంతుకోసి చంపేశాడు. శనివారం ఉదయం ఆమె పనిచేస్తున్న పోలీస్ స్టేషన్ కే వెళ్లి లొంగిపోయాడు. గుజరాత్ లోని కచ్ లో జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి ప్రకటించిన ప్రభుత్వం





అక్షర విజేత, హైదరాబాద్:

ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయలు నజరానా ప్రకటించింది. పాతబస్తీలో బోనాల పండుగ సందర్భంగా గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.కోటి నగదు పురస్కారాన్ని ప్రకటించింది. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..

## కోరిక తీరిస్తే ప్రిస్క్రిప్షన్.. అమెరికాలో వైద్యుడినిర్వాకం..!



అక్షర విజేత, హైదరాబాద్:

అమెరికాలో భారత సంతతి వైద్యుడిపై తీవ్ర అభియోగాలు నమోదయ్యాయి. వైద్యంలో మోసం, ఓపియాయిడ్ల చట్టవిరుద్ధ పంపిణీ, ప్రిస్క్రిప్షన్లకు బదులుగా లైంగిక ప్రయోజనాలను ఆశించడం వంటి అభియోగాలు నమోదయ్యాయి. న్యూజెర్సీలోని సెకాకస్‌కు చెందిన రితేశ్ కల్రా (51)ను అమెరికా కోర్టు విచారణ తర్వాత గృహ నిర్బంధంలో ఉంచారు. అమెరికా న్యాయవాది కార్యాలయం ప్రకారం.. కల్రా తన ఫెయిర్ లాన్ క్లినిక్ నుంచి ప్రాసిక్యూటర్లు 'పిల్ మిల్' అని పిలిచే కార్యకలాపాలు నిర్వహించాడు. అక్కడ అతడు రోగులకు ఆక్సికోడోన్ వంటి శక్తివంతమైన ఓపియాయిడ్లను సూచించేవాడు. ఆయన ఇప్పుడు ఐదు ఫెడరల్ ఆరోపణలను ఎదుర్కొంటున్నాడు. ఇందులో మూడు అక్రమ ఔషధ పంపిణీకి, రెండు ఆరోగ్య సంరక్షణ మోసం కింద నమోదయ్యాయి.

## నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల



అక్షర విజేత, హైదరాబాద్:

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఎడమ కాల్వకు తాగు నీటి అవసరాల కోసం ఎన్ఎస్పీ అధికారులు ఆదివారం నీటిని విడుదల చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాగు నీటి అవసరాల దృష్ట్యా సాగర్ ఎడమ కాల్వకు వెయ్యి క్యూసెక్కులతో నీటి విడుదలను ప్రారంభించి క్రమంగా 3 వేల క్యూసెక్కుల వరకు పెంచనున్నట్లు అధికారులు వెల్లడించారు. కేవలం తాగునీటి అవసరాల మేరకే నీటిని వాడుకోవాలని

- తాగునీటి అవసరాల కోసం నీరు విడుదల.
- 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన అధికారులు.

# అమరావతి రైల్వేలైనుకు కసరత్తులు

తెలంగాణాలోని ఎర్రుపాలెం నుంచి రాజధాని ప్రాంతం మీదుగా నంబూరు వరకూ 56 కిలోమీటర్ల మేర నూతన రైల్వేలైన్ నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. అందుకుగాను రూ. 2,545 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఖమ్మం జిల్లాలో 25 ఎకరాలు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మొత్తం 864 ఎకరాల భూమి రైల్వేలైన్‌కు అవసరం. రాజధాని రెండో విడతలో భాగంగా భూ సమీకరణ జరిగే అమరావతి, తుళ్లూరు, తాడికొండ మండలాల మీదుగా రైల్వేలైన్ వెళ్తుంది. ఈ ప్రాంతాల్లో భూ సమీకరణకు సంబంధించి గ్రామసభలు నిర్వహిస్తున్నారు.

అమరావతి, తుళ్లూరు, తాడికొండ,పెదకాకాని తదితర మండలాల్లోని రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతుండటంతో ఇంకా పెగ్ మార్కింగ్ నిర్వహించలేదు. రెవెన్యూ అధికారుల చర్చలు ఓ కొలిక్కి వచ్చిన అనంతరం అక్కడ కూడా పెగ్ మార్కింగ్ను పూర్తి చేయనున్నారు. రైల్వేలైన్ భూ సేకరణకు 2024వ సంవత్సరంలో అభ్యంతరాలు తెలిపిన రైతులు, భూ యజమానులకు ప్రస్తుతం వ్యక్తిగతంగా నోటీసులను పంపించారు.

తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని కేసిరెడ్డిపల్లి, ఎర్రుపాలెం, ఆంధ్రప్రదేశ్లోని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలోని గూడెం మాధవరం, పెద్దాపురం, అల్లూరు, జుజ్జూరు, నరసింహారావుపాలెం, చెన్నారావుపాలెం. కంచికచర్ల మండలంలోని పరిటాల, గొట్టుముక్కల. ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు, చిలుకూరు.పల్నాడు జిల్లాలోని అమరావతి మండలంలో ఎండ్రాయి, కర్లపూడి, వైకుంఠపురం. తుళ్లూరు మండలంలోని మోతడక, వడ్డమాను. తాడికొండ మండలంలోని తాడికొండ, కంతేరు, పెదపరిమి. పెదకాకాని మండలంలోని పెదకాకాని, కొప్పురావూరు గ్రామాల్లో రైల్వే లైనుకు భూమిని సేకరిస్తున్నారు.

అమరావతి రైల్వేలైన్ ప్రాజెక్టుకు అవసరమైన భూమిలో ప్రైవేటు భూములు 741.8 ఎకరాలు, ప్రభుత్వ భూములు 98.2 ఎకరాలు, ఇనాం భూములు 52.01 ఎకరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఏయే మండలాల్లోనైతే భూసేకరణ ఓ కొలిక్క వచ్చిందో, వాటికి సంబంధించి డబ్బులను రైల్వేశాఖ త్వరలోనే డిపాజిట్ చేయనుంది.

## దేశానికి జాతీయ భాష అవసరం లేదు

“ఏ భాష అయినా భావవ్యక్తీకరణకు ఓ సాధనం మాత్రమే. అది ఒక సాంస్కృతిక చిహ్నం. భారత్ లో 20 అధికారిక భాషలు, 300 అనధికార భాషలు ఉన్నాయి. హిందీ మాట్లాడేవారు ఎక్కువ ఉన్నారని హిందీ భాషను మా మీద రుద్దుతామంటే కుదరదు. తెలుగు భాషను జాతీయ భాషగా చేయాలని ప్రతిపాదిస్తే మిగతా ప్రాంతాల వారు ఒప్పుకుంటారా? 70-80 ఏళ్ళు దేశం బాగుంటే, మళ్లీ జాతీయ భాష ఎందుకు?” అని ప్రశ్నించారు.

హిందీ భాషకు బడ్జెట్‌లో రూ. 50 కోట్లు కేటాయించి, తెలుగు, బెంగాలీ భాషలకు ఎందుకు నిధులు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల ప్రజలపై తెలుగును రుద్దనప్పుడు హిందీని తమపై ఎందుకు రుద్దుతున్నారని ఆయన నిలదీశారు. దేశంలో అత్యధికంగా మాట్లాడే భాష హిందీ అయినప్పటికీ, హిందీ నేర్చుకోవాలా వద్దా అనేది ప్రజలకే వదిలేయాలని, దానిని వారిపై బలవంతంగా రుద్దకూడదని ఆయన అన్నారు.

## దారుణ ఘటన..
## ఏఎస్ఐని చంపిన ప్రియుడు

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంజార్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అరుణాబెన్ సతుభాయ్ జాదవ్ కు 2021లో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ దిలీప్ డాంగ్చియాతో ఇన్ స్టాలో పరిచయం ఏర్పడింది. అదికాస్తా ప్రేమగా మారడంతో ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. త్వరలో వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దిలీప్ డాంగ్చియా ప్రస్తుతం మణిపూర్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇటీవల వీరిమధ్య గొడవలు జరుగుతున్నాయని ఇరుగుపొరుగు వారు చెప్పారు.

వివాహం చేసుకునే విషయంపైనే శుక్రవారం ఇరువురి మధ్య గొడవ జరిగింది. దీంతో దిలీప్ ఆగ్రహం పట్టలేక అరుణాబెన్ గొంతుకోశాడు. తీవ్ర రక్తస్రావం కారణంగా అరుణాబెన్ అక్కడికక్కడే చనిపోయింది. తెల్లవారిన తర్వాత నేరుగా అరుణాబెన్ పనిచేస్తున్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన దిలీప్.. అరుణాబెన్ ను హత్య చేసినట్లు చెప్పి లొంగిపోయాడు. ఏఎస్ఐ అరుణాబెన్ హత్యపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, తన తల్లిని తీవ్రంగా దూషించడంతో కోపం పట్టలేక అరుణాబెన్‌ను చంపేసినట్లు దిలీప్ చెప్పాడని పోలీసులు వెల్లడించారు.

## కోరిక తీరిస్తే ప్రిస్క్రిప్షన్..
## అమెరికాలో వైద్యుడినిర్వాకం..!

కల్రా తన వైద్య లైసెన్స్‌ను చికిత్స కోసం కాకుండా వ్యసనంతో బాధపడుతున్న రోగులను దోపిడీ చేయడానికి ఉపయోగించాడని ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. 2019 జనవరి నుంచి 2025 ఫిబ్రవరి వరకు అతడు 31,000కి పైగా ఆక్సికోడోన్ ప్రిస్క్రిప్షన్లు జారీ చేశాడని, కొద్ది రోజుల్లో అతడు 50కి పైగా ప్రిస్క్రిప్షన్లు రాశాడని కోర్టు పత్రాలు తెలిపాయి. అటార్నీ అలీనా హబ్బా మాట్లాడుతూ.. “వైద్యులు గొప్ప బాధ్యత కలిగి ఉంటారు. కానీ కల్రా ఆ స్థానాన్ని వ్యసనాన్ని పెంచడానికి, రోగులను సెక్స్ కోసం దోపిడీ చేయడానికి, న్యూజెర్సీ పబ్లిక్ హెల్త్‌కేర్ ప్రోగ్రాంను మోసం చేయడానికి ఉపయోగించాడు” అని అన్నారు.కల్రా ప్రవర్తనపై మాజీ క్లినిక్ ఉద్యోగులు, రోగులు షాకింగ్ వివరాలు వెల్లడించారు. ఓపియాయిడ్ ప్రిస్క్రిప్షన్ల కోసం మహిళల నుంచి కల్రా ఓరల్ సెక్స్, ఇతర సెక్సువల్ ఫేవర్స్‌ను డిమాండ్ చేశాడని ఆరోపించారు. తాను క్లినిక్ సందర్శనల సమయంలో అనేక సార్లు లైంగిక వేధింపులకు గురయ్యానని, అందులో ‘అనల్ సెక్స్’ కూడా ఉందని ఒక మహిళ ఆరోపించింది.యూఎస్ మేజిస్ట్రేట్ జడ్జి ఆండ్రే ఎం. ఎస్పినోసా ముందు కోర్టులో హాజరైన కల్రా లక్ష డాలర్ల అన్‌సెక్యూర్డ్ బాండ్‌తో గృహ నిర్బంధానికి పరిమితమయ్యాడు. అతడు వైద్యం చేయడం, మందులు సూచించడాన్ని నిషేధించారు. అతడి క్లినిక్‌ను మూసివేయాలని ఆదేశించారు. ఎసెక్స్ కౌంటీ కరెక్షనల్ ఫెసిలిటీలో ఖైదీకి వైద్య సంప్రదింపులు లేకుండానే ప్రిస్క్రిప్షన్లు జారీ చేసినట్టు కూడా దర్యాప్తు బయటపెట్టింది.

## రాహుల్ సిప్లిగంజ్‌కు
## రూ.కోటి ప్రకటించిన ప్రభుత్వం

స్వయంకృషితో ఎదిగిన రాహుల్ సిప్లిగంజ్ యువతకు మార్గదర్శకుడన్నారు.2023లోనే ఓ ప్రోగ్రాంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆస్కార్ గెలుచుకున్న రాహుల్ సిప్లిగంజ్?కు రూ.10 లక్షలు నగదు ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కోటి రూపాయల నగదు ఇస్తామని చెప్పారు. ఆర్టిస్టులను సన్మానించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడు రేవంత్ చెప్పినట్టుగానే తాజాగా సింగర్ రాహుల్ సిప్లిగంజ్?కు కోటి రూపాయలను బహుమతిగా ప్రకటించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇటీవలే గద్దర్ అవార్డుల వేడుకలోనే రాహుల్ సిప్లిగంజ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అవార్డు ఇవ్వకపోయినా ఏదో ఒకటి ఇవ్వాలని సీఎం చెప్పగా.. దానికి డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క తల ఊపుతూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

## నాగార్జునసాగర్
## ఎడమ కాల్వకు నీటి విడుదల

ఎన్ఎస్ పి అధికారులు పేర్కొన్నారు. కాగా శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వ గట్టు విద్యుత్ ఉత్పాదన ద్వారా నాగార్జునసాగర్ కు 67525 క్యూసెక్కుల వీటిని విడుదల చేస్తున్నారు. కాగా 2517 క్యూసెక్కులు అవుట్ఫ్లో కొనసాగుతుంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 566.10 అడుగులు (246.7898) అడుగులకు చేరింది.

## బోనాల సందర్భంగా ఆలంమండిలో మహంకాళేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈటల

అక్షర విజేత , హైదరాబాద్ బ్యూరో:

ఆషాఢ మాసం బోనాల జాతర సందర్భంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఆలంమండి శ్రీశ్రీ మహంకాళేశ్వర దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. ఎంపీ ఈటల రాజేందర్ అమ్మవారి ఆశీర్వాదం తీసుకుంటూ, ప్రజల శాంతి, సమృద్ధి, ఆరోగ్యాన్ని కోరుతూ పూజలు నిర్వహించారు. బోనాల పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకుంటూ, మన సంస్కృతిని కొత్త తరం వారికీ అందించాలని ఈటల రాజేందర్ ఆకాంక్షించారు. ఈ పూజ కార్యక్రమంలో మురళి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, మహిపాల్ రెడ్డి, సూరి, లక్ష్మణ్ లు పాల్గొన్నారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలను తిలకించారు.



## అమ్మ నీకు బోనమే! పోచమ్మ తల్లి నీకు బోనమే!!

పిఎంజి,పిఎన్‌జి యువసేన ఆధ్వర్యంలో వైభవంగా బోనాలు...



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి మరియు ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో గ్రామంలోని పీఎంజి యువసేన సభ్యుల ఆధ్వర్యంలో మరియు పిఎన్ జి యువసేన సభ్యుల ఆధ్వర్యంలో మహిళలు బోనాలు పండుగను ఘనంగా జరుపుకున్నారు. పోతరాజుల వేషధారణ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శివసత్తుల పూనకాలతో నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీఎంజి యువసేన సభ్యులు మరియు పిఎన్ జి యువసేన సభ్యులు మరియు శివంపేట మహిళా మణులు, గ్రామస్తులు, పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాలనకు
## పతనం మొదలైంది అయింది..

**420 హామీలను అమలు చేసే దమ్ములేకనే కేసీఆర్‌పై అక్కసుతో నోరుపారేసుకుంటున్న రేవంత్ రెడ్డి..**
**స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం..**
**రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసంచేస్తున్న ప్రభుత్వం..**
**చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పరకాల..**

అక్షర విజేత,పరకాల/హన్మకొండ



రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనకు పతనం మొదలైందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు అన్నారు.ఆదివారం వరంగల్ జిల్లా పరకాల నియోజవర్గం గీసుగొనడం మండల ఊకల్ క్రాస్ సమీపంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో గీసుగొండ మరియు సంగేమ్ మండలాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ..

- తెలంగాణ సమాజం ఏవగించుకుంటున్నా సీఎం రేవంత్‌రెడ్డి తీరు మారలేదని మండిపడ్డారు.
- తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టారని అన్నారు.
- తన చేతకానీ పాలనలో చెప్పుకోవడానికి ఒక్క మంచి పని లేక దిక్కుతోచని సీఎం రేవంత్ రెడ్డి నోటి దురదతో తెలంగాణ ఆత్మగౌరవానికి మచ్చ తెస్తున్నారని మండిపడ్డారు.
- రేవంత్ రెడ్డి ప్రవర్తన సీఎం కుర్చీకే తీరని కళంకం.
- కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని తిట్టందే రేవంత్‌కు పూట గడవదు.
- కేసీఆర్ స్మరణ లేకుండా రేవంత్ రెడ్డికి నిద్ర కూడా పట్టదు.
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేసే దమ్ము లేకనే కేసీఆర్‌పై అక్కసుతో రేవంత్‌రెడ్డి నిత్యం నోరు పారేసుకుంటున్నారు.
- కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రశ్నించే వారిపై బూటకపు కేసులు, అక్రమ నిర్బంధాలు అమలు అమలుచేస్తున్నారు.
- స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓడిపోతామనే ఎన్నికలు నిర్వహించడం లేదు.
- ప్రజలకు ఇచ్చిన హామీలైన రూ. 2 లక్షల రుణమాఫీ,వడ్లకు బోనస్ ఏమైంది.రైతులకు బీమా సౌకర్యం కూడా కల్పించడం లేదు.పింఛన్ రూ. 4వేలకు పెంపు, ఆడబిడ్డలకు స్కూటీలు, మహిళలకు రూ.2,500 హామీలు ఎటుపోయాయి.
- రైతులను నట్టేట ముంచింది రేవంత్ ప్రభుత్వం.
- 18 నెలల కాలంలో 700 రైతులు ఆత్మహత్యలు చేసుకొని మృతిచెందారు.
- రైతుల ఉసురు రేవంత్ రెడ్డి కి తాకుతుంది.
- వ్యసాయానికి ఎరువులు అందివ్వలేని చేతగాని ప్రభుత్వం.
- వీటన్నింటినీ ప్రజలు మర్చిపోవాలని బీసీ రిజర్వేషన్ అంశాన్ని పెద్దగా చేసి డ్రామాలు ఆడుతున్నారు.
- కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది.
- కాంగ్రెస్ చేస్తున్న మోసాలను బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలి.
- బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలి.
- వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి.పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి.

ఈ కార్యక్రమంలో సంగెం మరియు గీసుగొండ మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాప్రాలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు

-ముఖ్య అతిథిగా పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి..



అక్షర విజేత, కాప్రా

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలొ అంగరంగ వైభవంగా ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా నేడు ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ మరియు ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని న్యూ శ్రీనివాస్ నగర్ పోచమ్మ దేవాలయం, కాప్రా ఎల్లారెడ్డి గూడ మరియు సాయిరాం కాలనీ పోచమ్మ దేవాలయలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గోన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శివమణి స్వర్ణరాజ్, , అంజి రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు నాగ శేషు , ఏ ఎస్ రావు నగర్ అధ్యక్షులు కాశెట్టి ప్రసాద్, నాగరాజు, పాకాల రాజు, నరసింహ,విఠల్ నాయక్,లింగం,సుంకు శ్రీకాంత్ రెడ్డ, భూపాల్ రెడ్డి, అజీజ్, నర్సింహ, పూర్ణ యాదవ్, రాకేష్ యాదవ్, తోటకూర శ్రీకాంత్,సత్యనారాయణ, డివిజన్ కాంగ్రెస్ కమిటీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## నాగారంలో అంగరంగ
## వైభవంగా బోనాల ఉత్సవాలు




అక్షర విజేత, కీసర నాగారం

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని తారపురి కాలనీలోని గ్రామ దేవతల విశిష్టత, స్త్రీ శక్తికి ప్రతిరూపంగా నిలిచే బోనాల ద్వారా అమ్మవార్లను పూజించడం తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు నిదర్శనమని , తెలంగాణ ఆషాడ బోనాల పండుగ సందర్భంగా ఈ రోజు కాలనీ లో గల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలనీవాసులు మాజీ కౌన్సిలర్ ర్యాల ప్రియాంక యాదవ్ మరియు అనిల్ యాదవ్ ఆలయ కమిటీ మరియు భక్తులు అందరు కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు ఈ ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది భక్తులందరూ అమ్మవారి కృపకు ముద్దులయ్యారు.

## టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ లోకి వలసలు

**ఇది చాలా విడ్డూరంగా ఉందంటున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు**
**తప్పుడు ప్రచారాలతో మీరు సాధించేది ఏమిటి**

అక్షర విజేత అశ్వారావుపేట



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో నారావారి గూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు అని మాజీ ఎమ్మెల్యే వాళ్ల అనుచరులు తప్పుడు ప్రసారం చేసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిని చూడలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి ప్రయత్నాలు మీరు మానుకోవాలి లేకుంటే గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో. జరిగిన గుణపాఠం రాబోయే ఎన్నికల్లో కూడా జరుగుతుందని.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. రెవెన్యూ శాఖ మంత్రి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఆధ్వర్యంలో.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని పార్టీపై నాయకులపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని లేనిపక్షంలో కెసిఆర్ కు పట్టిన గతే మీకు పడుతుందని ప్రజలు ఇచ్చిన ఓట్ల తీర్పుతో కెసిఆర్ వెళ్లి ఫామ్ హౌస్ లో కూర్చున్నారు. మీరు కూడా ఇంటికే పరిమితం. అయ్యారు కదా.గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు గాని పేదవానికి ఒక ఇల్లు కట్టి ఇచ్చిన దాఖలాలు లేవని. దళిత బంధు విషయంలో పేదవానికి ఇవ్వవలసిన. దళిత బంధు పది ఎకరాల నుంచి 20 ఎకరాల పామాయిల్ తోటలు ఉన్న బడా రైతులకు పదవులను అనుభవిస్తున్న సర్పంచులకు.దళిత బంధు పథకాన్ని అమలు చేశారని. పేదవాడు పేదవాని గానే ఉండిపోయారని.ఆయన తీవ్రంగా ఖండించారు.

## ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు



**అక్షరవిజేత,పాపన్నపేట**

పవిత్ర ఆషాఢమాసం పురస్కరించుకుని ఆదివారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు, వేదమంత్రాలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భాలయంలో వనదుర్గాభవానీ మాత అమ్మవారికి కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు ఓడిబియ్యం సమర్పించి, కుంకుమార్చన వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి అనుగ్రహాన్ని,తీర్థప్రసాదాలను అందజేశారు.అలయమర్యాదలతో కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది సూర్య శ్రీనివాస్, రవికుమార్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా గాంధారి మైసమ్మ బోనాల జాతర

**-ఆషాఢ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి**



**అక్షర విజేత రామకృష్ణాపూర్**

రామకృష్ణాపూర్ పట్టణ పరిధిలోని బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మైసమ్మ తల్లికి బోనం సమర్పించి,రాష్ట్ర ప్రజల క్షేమం, శాంతి, సమృద్ధికై ప్రత్యేకంగా ప్రార్ధనలు చేశారు. భక్తిశ్రద్ధలతో ఆలయాన్ని సందర్శించిన ఆయన,పూజారులతో కలిసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ తెలంగాణ భూమి పరంపరగా శక్తి స్వరూపమైన గ్రామ దేవతల ఆరాధనలో ముందుంటోంది.ఇలాంటి భక్తి ఉత్సవాలు ప్రజల మానసిక శాంతికి, సామూహిక ఐక్యతకు పెద్ద వేదికగా నిలుస్తాయి,అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.



## రజక సంఘం అధ్వర్యంలో మడేళేశ్వర స్వామి ఉత్సవాలు

**అక్షర విజేత, ఏర్గట్ల :**

రజకుల ఆరాధ్య దైవమైన మడేలేశ్వర స్వామి ఉత్సవాలను ఏర్గట్ల మండల రజక సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రం ఏర్గట్ల లో రజక సంఘ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా బోనాలు, డప్పు వాయిధ్యాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగుండాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిమాణిక్యం అశోక్, మునిమణిక్యం కిషన్, సాయి, చేపూరి రాజు, చేపూరి సుమన్, ముని మాణిక్యం అజయ్, ఏం మహేష్, ఏం కృష్ణ, ఏం సవిన్, ఏం సంతోష్, ఏం వినోద్, చేపూరి భూమేష్, రజక సంఘం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



# ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత దేవాలయంలో ఘనంగా ఆషాఢ మాస బోనాల జాతర

**- మొక్కులు చెల్లించిన మంత్రి వివేక్ వెంకటస్వామి**





**అక్షర విజేత రామకృష్ణాపూర్**

మంచిర్యాల నియోజకవర్గం సీసీసీ కార్నర్ లోని శ్రీ ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత దేవాలయంలో నిర్వహించిన ఆషాఢ మాస బోనాల జాతరలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అమ్మవారికి మొక్కులు చెల్లిస్తూ బోనం సమర్పించారు. ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని,రాష్ట్ర ప్రజల శాంతి, సమృద్ధి. ఐక్యత కోసం ప్రత్యేకంగా ప్రార్ధనలు చేశారు. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ

మన సంప్రదాయాలను గౌరవిస్తూ, ప్రజల నమ్మకానికి విలువ ఇవ్వడమే నా ధర్మం. ఇలాంటి పండుగల ద్వారా సమాజంలో ఏకతా, భక్తి భావన పెంపొందుతుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ కి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చిన్నారులు. సమీక్ష,అక్షయ,శ్రీ వైష్ణవి,ఐశ్వర్య, గాయత్రి,హారిక,వరలక్ష్మి,వర్షిత, ఆశాజ్యోతి,నృత్య ప్రదర్శన చేసి అందరిని అలరించారు.ఈ ఉత్సవంలో సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్ పర్సన్ ఇ మెర్సీ రాణి, మహిళలు, పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సాహభరితంగా అమ్మవారిని దర్శించుకున్నారు.

## కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హన్మంత్ రావుపై చర్యలు తీసుకోవాలి

**-ఏర్గట్ల మండల బి.ఆర్.ఎస్ నాయకుల డిమాండ్.**



**అక్షర విజేత, ఏర్గట్ల :**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు మీద ఇష్టారీతిన అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు పైన చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఏర్గట్లమండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ పెట్టిన భిక్షతో రాజకీయంగా పదవులు అనుభవించి ఈరోజు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి కేటీఆర్ గారి పైన నోటికి వచ్చినట్లు, అరేయ్ తోరెయ్ ,అంటూ సంగతి చూస్తా అంటూ అసభ్య పదజాలంతో మాట్లాడుతున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మీద చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఏర్గట్ల మండల బిఆర్ఎస్ పార్టీ తరఫున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి భాష మరోమారు ఇలాగే మాట్లాడితే తమదైన శైలిలో సమాధానం చెబుతామని పార్టీ కార్యకర్తలు నాయకులు ఊరుకోరని మైనంపల్లి హనుమంతరావుని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజాపూర్ణానంద, తాజా మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మధుసూదన్, గ్రామ శాఖ అధ్యక్షులు లు నరసయ్య నాయకులు లోలం అశోక్ అంజిరెడ్డి,బద్దం హనుమాండ్లు, గడ్డం రమేష్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, పొలింగ్, జైనొద్దిన్,సాయన్న, తిరుపతిపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులే అధిక సంఖ్యలో పోటీలో నిలవాలి

**యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు**
**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ర్యాగ రమేష్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులే ముందుకు వచ్చి వార్డు మెంబర్ స్థాయి నుండి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ వరకు అన్ని స్థానాల్లో పోటీల్లో యువకులే ముందుకు రావాలని యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ర్యాగ రమేష్ పేర్కొన్నారు ఆదివారం మోమిన్ పేట మండలంలోని రాళ్లగుడుపల్లి గ్రామంలో బోనాల పండుగలు పురస్కరించుకొని ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పదవి చిన్నదైనా పెద్దదైనా పోటీకి సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. గ్రామాల్లో మారుతున్న రిజర్వేషన్లను దృష్టిలో పెట్టుకొని ప్రతి వర్గంలోని యువకులే ముందుకు రావాలని ఆయన సూచించారు. యువతి యువకులు ముందుకు వచ్చిననాడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బుధారపు బుచ్చిరెడ్డి, పరమారెడ్డి, వినయ్ కుమార్, రాళ్లగుడపల్లి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటాలి- పర్యావరణాన్ని కాపాడాలి



**అక్షర విజేత ఖమ్మం:-**

దేశవ్యాప్తంగా చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ ఉద్యమం నిర్వహిస్తుంది దాని లో భాగంగా ఖమ్మం లో అనేక ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. . జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం నార్త్ మరియు సౌత్ సిఐఓ ఆధ్వర్యంలో మిషన్ ప్లాంటేషన్లో భాగంగా ఈరోజు వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించటం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐఓ పిల్లలకు అనేక మొక్కల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక మొక్కలను పరిచయం చేయడం జరిగింది. అంతేకాక సి ఐ ఓ ఆధ్వర్యంలో పార్కుకు సందర్శించిన సందర్శకులకు మొక్కల పెంపకం పై అవగాహన కల్పిస్తూ ప్లే కార్డ్స్ ను, ఫ్లెక్సీలను ప్రదర్శించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా జమాతే ఇస్లామీ హింద్ చేపట్టిన మిషన్ ప్లాంటేషన్ లో భాగంగా దేశవ్యాప్తంగా 10 లక్షల మొక్కలను నాటే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా నెల రోజులపాటు అనేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి అందులో భాగంగానే ఈరోజు ఖమ్మం లో సి ఐ ఓ మెంబర్స్ మొక్కలు నాటడంతోపాటు ప్రజల్లో అవగాహన పెంచే అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం . జమాఅతె ఇస్లామి హింద్ నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, ఐట రీజినల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజీబ్, నార్త్ అధ్యక్షురాలు హుస్సేన్ బీ, సౌత్ అధ్యక్షురాలు నాజియా, సిఐఓ ఇంచార్జ్ జహీరా, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు.



## మృతి చెందిన గంగా రాముని కుటుంబానికి గ్రామ యువకులు ఆర్థిక సహాయం

**అక్షర విజేత వీపనగండ్ల:**

వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన బోయ గంగ రాముని మృతదేహానికి పూలమాల వేసి గ్రామ యువకులు నివాళులర్పించారు.గ్రామంలోని యువకులందరూ కలిసి మృతి చెందిన గంగ రాముని కుటుంబానికి తమ వంతు సహాయంగా 23500 రూ"ను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ గ్రామంలో ఏ కుటుంబం ఆపదలో ఉన్న పుల్గర్చర్ల గ్రామ యువకులము అండగా ఉండి ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తామని గ్రామ యువకులు అన్నారు.ఈ కార్యక్రమంలో పుల్గర్ చర్ల గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# పుష్పాంబరీదేవిగా వనదుర్గాదేవి

## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల వనదుర్గాదేవి కి ఘనంగా బోనాలు



అక్షరవిజేత,పాపన్నపేట

తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత ఆలయానికి ఆషాఢమాసం నాల్గవ ఆదివారం భక్తులు పోటెత్తారు. పుష్పాంబరీదేవిగా వనదుర్గమ్మ వివిధ రకాల పుష్పా లతో శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడమాసం సందర్భంగా భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు దర్శించుకున్నారు. విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం మంగలవాయిద్యం,

గర్భాలయంలో కొలువుదీరిన వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు పార్థీవశర్మ నేతృత్వంలో అర్చక బృందం ప్రత్యేకంగా అత్యంత సుందరంగా వివిధ రకాల పుష్పాలతో పుష్పాంబరీదేవిగా అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురలీధర్,పవన్ శర్మ తదితర అర్చకులు విశేషాలంకార పూజలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వనదుర్గాదేవి అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు.

**డప్పుచప్పులు... బోనాల**

ఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హోరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు,నిమ్మకాయలు, స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆదిభట్ల మున్సిపాలిటీ నూతన కమిటీ ఎన్నిక

నూతన అధ్యక్షులుగా రామిడి హర్షవర్ధన్ రెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

తెలుగుదేశం పార్టీ ఆదిభట్ల మున్సిపాలిటీ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ తెలుగుదేశం నూతన కమిటీని మెట్టు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా రామిడి హర్షవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పాశం శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దండు సుధాకర్ గౌడ్, కార్యదర్శులుగా పడమటి బాలరాజ్, రెక్కల మల్లారెడ్డి, ఎలగపల్లి నరసింహ, రాజు, అధికార ప్రతినిధిగా బోగిడి జంగయ్య ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుమ్మడి అంజి రెడ్డి కమిటీ పరిశీలకులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీకి మంచి భవిష్యత్తు ఉంది ఇప్పుడు రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎలక్షన్లలో కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు పోటీ చేస్తారని అదేవిధంగా త్వరలో పార్టీని బలోపేతం చేసి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను కూడా నిలబెట్టడానికి ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకింది చక్రపాణి, జక్కా రామ్ రెడ్డి, కొంగర వెంకటరెడ్డి, డొంకని సత్యనారాయణ గౌడ్, డొంకని ఆంజనేయులు గౌడ్, కోషిక శ్రీశైలం, గౌర నరసింహ, వీరాచారి, అరుణ్ కుమార్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధం

## రామడుగు లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యదర్శి సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికై మొదటిసారి వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించిన సిపిఐ మండల నాయకులు





అక్షర విజేత బెల్లంపల్లి

బెల్లంపల్లి పట్టణ పార్టీ కార్యాలయంలో బెల్లంపల్లి మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ రాబోయే అటువంటి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అదేవిధంగా గత నెల జూన్ 21, 22 వ తేదీన జరిగిన జిల్లా మహాసభలలో చేసిన తీర్మానాలను జిల్లా కార్యదర్శి గారు వివరించారు.బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి పాలిటెక్నిక్ కాలేజీని అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు అన్ని కోర్సులను అందుబాటులోకి తేవాలని నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని బస్ డిపో ఏర్పాటు చేయాలని పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని నూతన బొగ్గు బావలను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును వద్ద నిర్మించి జిల్లాకు తాగునీరు సాగునీరు అందించాలని కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టుల తో శాంతి చర్చలు జరపాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బెల్లంపల్లి నియోజకవర్గానికి గోదావరి నీరు సరఫరా చేసి ఇంటింటికి మంచినీరు ఇవ్వాలి అసెంబ్లీ తీర్మానం ప్రకారం స్థానిక సంస్థలలో బిసి సమాజానికి 42% సీట్లు విధిగా అన్ని పార్టీలు కేటాయిస్తూ సంబంధిత జీవోను తీసుకురావాలి

బెల్లంపల్లి రూరల్ ఉన్నటువంటి అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ మంచినీరును ప్రతిరోజు ఇంటింటికి అందించాలి ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచుతూ అందరికీ పని కల్పించాలి ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సిపిఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం, మండల కార్యవర్గ సభ్యులు, గోమాస గంగారాం, సహదేవ్ రావు, బుడిమే వెంకటేష్, కందుల సుదర్శన్, మేకల తిరుపతి, కళాని భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు తమ్మిశెట్టి పోసి బాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం.గుమ్మడవల్లి పంచాయితీ కొత్తూరు గ్రామంలో. కాంగ్రెస్ పార్టీ అశ్వరావుపేట మండల సేవదాళ్ జనరల్ సెక్రెటరీ షేక్ సుకూర్. ప్రమాదవశాత్తు కాలు విరిగింది.ఆపరేషన్ చేపించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొర్రి రాజు.గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ. డయాలసిస్ చేపించుకుంటూ శనివారం హైద్రాబాద్ లో ఆపరేషన్ చేపించుకొని. ఇంటి వద్ద ఉంటున్నారు.కాంగ్రెస్ కార్యకర్తలను తమ వంతు బాధ్యతగా కాపాడుకునేందుకు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. ఆదేశాలతో. 25 కేజీల బియ్యం, కొంత నగదు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అశ్వరావు పేట మండల సేవాదళ్ అధ్యక్షులు తమ్మిశెట్టి పోసి బాబు.గుమ్మడవల్లి పంచాయతీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు శివరాశి సురేష్. షేక్ యాకుబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఐలయ్యకు భారత్ భూషణ్ జాతీయ పురస్కారం




అక్షర విజేత ఖమ్మం:-

ఖమ్మం కు చెందిన ఉపాధ్యాయుడు ,కవి రచయిత పంజాల ఐలయ్యకు జాతీయస్థాయి భారత్ విభూషణ్ 2025 పురస్కారాన్ని అందించారు. ఆదివారం కరీంనగర్ ఫిలిం భవనంలో శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక శ్రీ గౌతమేశ్వర సాహితి కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది.ముఖ్య అతిథి వైరాగ్యం ప్రభాకర్ రావు, డాక్టర్ గీతారెడ్డి, ప్రముఖ రచయిత గోపాల్ రావు డాక్టర్ దూడపాక శ్రీధర్ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. అవార్డుతో పాటు బంగారు పతకం ప్రశంస పత్రం లతో ఘనంగా సత్కరించారు. ఐలయ్యకు భారత్ విభూషణ్ పురస్కారం లభించడం పట్ల మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు . బి .శ్రీనివాస్ పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు అభినందించారు.

## ఖిల్లా మైసమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క

అక్షర విజేత మహేశ్వరం

తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని ఖిల్లా మైసమ్మ అమ్మవారిని దర్శించుకోని రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు,సమర్పించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మంత్రివ సీతక్క,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ఠ% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మండల పార్టీ, అధ్యక్షులు యూత్, కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా అధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గాంధారి మైసమ్మ జాతరలో మొక్కులు చెల్లించిన బీజేపీ నాయకులు

అక్షర విజేత రామకృష్ణాపూర్

బొక్కలగుట్టలోని గాంధారి మైసమ్మ బోనాల జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ లు మొక్కులు సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గం మంచిర్యాల జిల్లా ప్రజలపై అమ్మవారు చల్లని చూపు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధానకార్యదర్శి దుర్గం అశోక్,డి వి దీక్షితులు,దేవరానేని సంజీవరావు, జనార్దన్, కోటపల్లి మండల మాజీ అధ్యక్షుడు రామన్న తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలోని పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం గణపురం మండల కేంద్రంలో జరిగింది. 1996-97 సంవత్సరంలో విశ్వభారతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న సమయంలోని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు కుటుంబ విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో అందరూ చాలా సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని స్నేహితులందరూ అన్నారు.

## పాపన్నపేటలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

**ముత్యాల పోచమ్మ-నల్లపోచమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించిన మహిళలు**



**అక్షరవిజేత, పాపన్నపేట**

మండల కేంద్రమైన పాపన్నపేట లో ఆషాఢమాసం ఆదివారం సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ- నల్లపోచమ్మ అమ్మవార్లకు నిర్వహించిన బోనాల ఉత్సవం అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరిగింది. డప్పు వాయిద్యాల మోతలు, వేప కొమ్మలు,కుంకుమ,పసుపు, పూలు నైవేద్యంతో అందంగా అలంకరించిన బోనాలను భక్తిప్రవత్తులతో మహిళలు తలపై పెట్టుకొని గ్రామంలోని పురవీదుల గుండా బోనాల ఊరేగింపులతో ,శివసత్తుల శిగాలు, పోతరాజుల నృత్యాలతో బోనాల శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైనది. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. అమ్మవార్లకు చీర, రవిక, గాజులు, ఓడిబియ్యం, కొబ్బరికాయలు సమర్పించారు. మున్నూరుకాపు కాపు సంఘం ఆధ్వర్యంలో నాయకులు టప్ప రాములు, ఆకుల శ్రీనివాస్, పోతేదార్ మల్లన్న,సుంకరి కిష్టయ్య,పి దుర్గాప్రసాద్,దోసని సంగమేశ్వర్,సుంకరి కిష్టయ్య, సాయిలు, శివయ్య, కిరణ్,బాగేశ్వర్,ఆంజనేయులు, ఆకులనారాయణ,సుధాకర్, సంగాయిపేట రవీందర్,ఆకుల రంగంపేట శ్రీనివాస్,ఆకుల భాస్కర్, సభ్యులు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## నాగరిక్ వికాస్ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోండి



**అక్షర విజేత ఖమ్మం:**

ఖమ్మంలోని అజీజ్ గల్లీ లో గల నాగరిక వికాస్ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్.వి.కె స్టేట్ ఆపరేషన్ మేనేజర్ మహమ్మద్ జునేద్ పిలుపునిచ్చారు. ఈరోజు యూనిట్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ అధ్యక్షతన జరిగిన మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని తగు సూచనలు ఇచ్చారు. నాగరిక వికాస కేంద్ర లో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అనేక సేవలు ఉచితంగా ఆన్లైన్ చేయబడతాయన్నారు. అయితే ఈ సమాచారాన్ని ప్రజల్లో తీసకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్.వి.కె యూనిట్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ ఎన్.వికే లో అనేక రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రజలు కులమతాలకతీతంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, ఆధార్ కార్డ్ కరెక్షన్స్, ఓటర్ ఐడి, పాన్ కార్డ్ ,విద్యార్థుల స్కాలర్షిప్స్ , ఆయుష్మాన్ భారత్ కార్డ్, తదితర సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి.కె మేనేజింగ్ కమిటీ సభ్యులు అబ్దుల్ మలిక్, మహమ్మద్ యాకుబ్ పాషా, అబ్దుల్ సలాం, కోఆర్డినేటర్ ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల ఆక్రమణ,అటవీ అధికారులు, సిబ్బందిపై దాడులకు చట్ట ప్రకారం చర్యలు

**-జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్**






**అక్షర విజేత ఖమ్మం:-**

అటవీ భూముల ఆక్రమణ, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడులను ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఖమ్మం అటవీ డివిజన్, కారేపల్లి ఫారెస్ట్ రేంజ్, తాళ్లగూడెం సెక్షన్, ఊట్కూరు నార్త్ బీట్ చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోని 50 హెక్టార్లకు పైగా అటవీ భూమిలో 2020-21 సంవత్సరంలో అటవీ శాఖచే 59.54 లక్షల వ్యయంతో మొక్కలు నాటించడం జరిగిందని అటవీ అధికారి అన్నారు. ఎర్రబొడు, మాణిక్యారం గ్రామాలకు చెందిన వ్యక్తులు, ఇట్టి ప్రదేశంలో ఏపుగా పెరిగిన 33848 చెట్లను ధ్వంసం చేసి, 45.30 లక్షల రూపాయల మేర అటవీశాఖ కు నష్టం చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయమై 2022-25 లో 40 మందికి పైగా నిందితులపై 8 పిఓఆర్ కేసులు బుక్ చేయడం జరిగినట్లు తెలిపారు. ఈ నెల 16న అటవీ ఆక్రమణల నిరోధానికి తాళ్లగూడెం మహిళా ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి డి. శిల్ప, బీఆర్. పురం ఫారెస్ట్ సెక్షన్ అధికారులు డి. చక్రవర్తి లు చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోకి వెళ్లగా ఆక్రమణదారులు కారం పొడి కళ్ళలో చల్లుతూ, రాళ్లు రువ్వుతూ, దూషణలు చేస్తూ అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఇట్టి ఘటనలో పాల్గొని, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడి చేసిన 16 మంది నిందితులపై ఎఫ్ఐఆర్ నెం. 195/2025 ని నమోదు చేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి తెలిపారు. దీనితో పాటు 2775 మొక్కల ధ్వంసం, రూ. 3,91,275 ల నష్టం కలిగినందున అటవీ నేరం క్రింద పిఓఆర్ 10-7/2020, తేది. 17.7.2025 ను అటవీ శాఖచే నమోదు చేయడం జరిగిందన్నారు. అటవీ అధికారులు, ఆ రోజు సిబ్బంది పై దాడి జరగగా, కొన్ని పత్రికలలో గిరిజనులపై అటవీ అధికారులు దాడి చేసినట్లు ప్రచురించడం పూర్తిగా అవాస్తవమని జిల్లా అటవీ అధికారి అన్నారు. దాడికి గురయ్యిన అధికారి డి. చక్రవర్తి గిరిజన కమ్యూనిటీకి చెందినవారన్నారు. గిరిజనులపై అటవీ శాఖ దాడి చేసిందనే ఇలాంటి నకిలీ వార్తలను సహించేది లేదని జిల్లా అటవీ అధికారి అన్నారు. ఘటనలో పాల్గొన్న వారిలో మహిళలు కొద్ది మంది మాత్రమే ఉన్నట్లు, గిరిజనేతరులే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు.

అడవులు పర్యావరణ సమతుల్యత కాపాడతాయని, మానవాళికి ఎన్నో విధాలుగా అడవులు ఉపయోగపడతాయని, భూముల ఆక్రమణ చేయడం, అటవీ అధికారులు, సిబ్బంది పై దాడి చేయరాదని, అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా అటవీ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా గడికోటలో అమ్మవారికి బోనాలు





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట్ ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పెద్ద శంకరంపేటలోని గడికోటలో శ్రీ మహంకాళి దుర్గామాత అమ్మవారికి మహిళలు భక్తులు వైభవంగా బోనాలను సమర్పించారు. భాజా భజంత్రీలతో ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి పట్టణ పురవీధుల గుండా శివసత్తులు నృత్యాలతో మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి గడికోటలోని శ్రీ మహాకాళి దుర్గ మాత అమ్మవారికి బోనాల సమర్పించారు. ఉదయం శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి భాజా భజంత్రీలతో అమ్మవారి చిత్రపటం తొట్టెల పూజా సామాగ్రిని భాజా భజంతులతో పురవీధుల గుండా ఊరేగింపుగా గడికోటకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు భక్తులు అధిక సంఖ్యలో గడికోటలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ బోనాల సందర్భంగా దేవాలయాల సందర్శన చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నరసింహ యాదవ్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ఆషాఢ మాస బోనాల జాతర సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. అమ్మవారి పూజలో పాల్గొని మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే, స్థానిక భక్తులతో మాట్లాడి వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, మన్నే ఉదయ్ యాదవ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, మల్లేష్ యాదవ్, జెకె బాయ్, చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తి శ్రద్ధలతో సాగిన ఈ సందర్శన స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**23 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు**



**అక్షర విజేత గరిడేపల్లి**

గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 23 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర:

**పలు చోట్ల హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం పట్టే బోనాల జాతర ఆదివారం కంటోన్మెంట్ ప్రజలు నియోజకవర్గ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గంలోని అన్ని వార్డులు, బస్తీలు, కాలనీలు ప్రజలతో మమేకమై కలియతిరిగి, అమ్మవార్లను దర్శించుకుని, ప్రజలందరూ అమ్మవార్ల అనుగ్రహంతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. పలు దేవాలయాల వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అత్యంత నియమ నిష్ఠలతో బోనాల పండుగను జరుపుకుంటారని, తెలంగాణ సంస్కృతికి ఈ బోనాలు నిలువుటద్దమని, ఆడపడుచులు అమ్మవార్లకు బోనాలను సమర్పించి, తమ కుటుంబాలు, ప్రజలు బాగుండాలని కోరుకుంటారని, భవిష్యత్తు తరాలు కూడా ఈ సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లి తెలంగాణ కీర్తిని మరో మెట్టు పైకి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆయా బస్తీల కాలనీల పెద్దలు పాల్గొన్నారు.

# మీతో మీరే పోటీ పడాలి

**సమాజంలో ఉన్నత స్థాయికి చేరేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి**
**ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుంది.. దానిని మీరే గుర్తించాలి**
**జిల్లా అటవి అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్**
**సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో**
**తలసేమియా చిన్నారులకు నోట్ బుక్స్, మందులు, బ్యాగులు పంపిణీ**
**అర్బన్ అటవి పార్క్‌లో చిన్నారులతో కలిసి మొక్కలు నాటిన డీఎఫ్ఓ**







అక్షర విజేత ఖమ్మం:

సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పక్కవారితో పోటీ పడకూడదని మీకు మీరే పోటీ పడాలని.. మీలో ఉన్న ప్రతిభను గుర్తించి దానికి అనుగుణంగా సాధన చేయాలని జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల అటవీ పార్కులో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు నోట్ పుస్తకాలు, ఫ్యాడ్స్ , మందులు, జ్యూట్ బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. అంతకుముందు అర్బన్ పార్క్ లో చిన్నారులతో కలిసి వనమహోత్సవంలో డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ చిన్ననాటి నుండి తన తండ్రి తనను ప్రోత్సహించేవాడని, తనలోని ప్రతిభను గుర్తించుకునేందుకు తనలో స్ఫూర్తిని నింపాడని అన్నారు. తన తండ్రిలో ఉన్న పాజిటీవ్ ఆలోచనలే తనను ఈ స్థాయికి చేర్చాయని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రి నెగిటీవ్ ఆలోచనలతో కాకుండా పాజిటీవ్‌గా ఆలోచనలు చేయాలన్నారు. అప్పుడే పిల్లలు ఏ లక్ష్యాన్ని అయినా సాధించగలరని అన్నారు. పిల్లల్లో ఉన్న వ్యాధిని చూడవద్దని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని సిద్ధం చేయాలని సూచించారు. సమాజంలో ఐదవ ఫిల్లర్‌గా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థలాంటి సంస్థలు ఉన్నాయని, ఈ సంస్థ ప్రభుత్వం నుండి వచ్చే సాయం కోసం ఎదురు చూడకుండా పిల్లలకు సాయం చేయడం అభినందనీయమని అన్నారు. అర్బన్ పార్క్ పిల్లల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పార్క్‌లో పిల్లలు సెలవు రోజుల్లో సరదాగా గడపవచ్చని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అటవీ శాఖ అధికారులు అండగా నిలబడడం సంతోషంగా ఉంనన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రక్తదానం చేసి తమ పిల్లల్లో ధైర్యం నింపారని అన్నారు. ఒక రోజు అర్బన్ అటవీ పార్క్‌లో పిల్లలు సరదాగా గడిపేలా అధికారులంతో కలిసి చేసిన ఏర్పాట్లకు కృతజ్ఞతలు తెలిపారు. 50 మంది చిన్నారులకు మమత మేడమ్ ఉచితంగా నోట్‌బుక్స్, ప్యాడ్స్ అందించారని, అటవీ అధికారులు భోజనాలు ఏర్పాటు చేశారని, ఇలా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం ద్వారా చిన్నారులు నిశ్చింతగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో నాగేశ్వరరావు, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.ఉదయ్ భాస్కర్, పి.రవిచందర్, పర్యావరణ అవార్డు గ్రహీత అరుణ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి కమ్యూనిస్టులు అవసరం..!

**ప్రజా సమస్యలపై ఉద్యమించాలి.**
**సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సోమయ్య.**
**సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు

సందర్భంగా పార్టీ కార్యక్రమం-విశిష్టత అనే అంశంపై సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ సోమయ్య మాట్లాడుతూ. కమ్యూనిస్టులు పూర్తి స్వాతంత్ర్యాన్ని డిమాండ్ చేస్తూనే, భూస్వామ్య రద్దు, భూస్వామ్య ఆధిపత్యాన్ని అంతం చేయడం మరియు కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. బ్రిటిష్ పాలకులు భారతదేశంలో కమ్యూనిజాన్ని తుడిచిపెట్టాలని కమ్యూనిస్ట్ ఉద్యమ నాయకత్వంపై వరుస కుట్ర కేసులు పెషావర్ (1922),కాన్పూర్ (1924), మీరట్ (1929) నమోదు చేశారని అన్నారు. కమ్యూనిస్ట్ ఉద్యమం ఆవిర్భావం నుండి భారత రాజకీయాల్లో ప్రగతిశీల పాత్ర పోషించిందని దాని ప్రజా పునాది, ప్రజాదరణ మరియు బూర్జువా-భూస్వామ్య పాలనకు ప్రత్యామ్నాయ విధానాలతో, కమ్యూనిస్ట్ ఉద్యమం దేశ రాజకీయ మరియు సామాజిక జీవితంలో ఒక ముఖ్యమైన శక్తి అని 1957లో కేరళలో ఏర్పడిన మొదటి కమ్యూనిస్ట్ మంత్రిత్వ శాఖ మరియు తరువాత పశ్చిమ బెంగాల్, కేరళ మరియు త్రిపురలో సిపిఐ(ఎం) మరియు వామపక్ష నేతృత్వంలోని ప్రభుత్వాలు ప్రజానుకూల విధానాలను అమలు చేయడానికి కృషి చేయడం ద్వారా మార్గాన్ని చూపించాయని అన్నారు. మధ్యాహ్నం పార్టీ-ప్రజా సంఘాల నిర్మాణం అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పుట్ట ఆంజనేయులు గారు బోధించారు. వారు మాట్లాడుతూ రానున్న రోజులో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. డి జబ్బార్, జి.ఎస్ గోపి,మండ్ల రాజు, ఎ.లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, ఆర్.ఎన్ రమేష్, పరమేశ్వర చారి,వెంకటేష్,బాల్య నాయక్,ఆది, వెంకట్ రాములు, వెంకటయ్య, వేణు ,మదన్,డి.కురుమయ్య అజయ్,నిక్సన్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందుర్తి రెడ్డి సంఘం అధ్యక్షునిగా గాదె రఘునాథ్ రెడ్డి ఎన్నిక



అక్షర విజేత:చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తిలో రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించి సంఘం అభివృద్ధి కొరకై పలు తీర్మానాలు చేసినట్లు చెప్పారు. అనంతరం ఎన్నికల అధికారి గునుకులపల్లే తాజామాజీ సర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డిని మరొకసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు, కార్యదర్శితోపాటు 9మంది డైరెక్టర్లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షునిగా గాదె రఘునాథ్ రెడ్డి,ఉపాధ్యక్షుడుగా గాదె పెద్ద రఘునాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా గునుకుల రాజిరెడ్డి,కార్యవర్గసభ్యులుగా కాంతల శ్రీనివాస రెడ్డి,కంది శ్రీనివాస రెడ్డి, కంది రాజశేఖర్ రెడ్డి,గునుకుల శ్రీనివాస రెడ్డి,గునుకుల గణపతి రెడ్డి,బజారు రాజిరెడ్డి,ఉప్పులా శ్రీనివాస రెడ్డి,వెన్నం తిరుపతి రెడ్డి,కరివేద రాజిరెడ్డిలను ఎన్నుకున్నట్లు చెప్పారు. తనపై నమ్మకంతో తనను నాలుగొవసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న రెడ్డి కుల బంధువులకు ధన్యవాదాలు తెలిపారు. రెడ్డి సంఘంలో 125మంది సభ్యులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం,సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కరివేద జగ్గారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,కొమ్మెర భూపతిరెడ్డి రెడ్డి,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అక్షర విజేత, గణపురం:

గణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఓ గుజ్జుల లావణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విభాగంలో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉందని ఈ అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని లావణ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు కేజీబీవీ లో సంప్రదించాలన్నారు.

## హైదరాబాద్ అంటేనే మినీ ఇండియా: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్




అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

తిరుమలగిరి లోని జయలక్ష్మి గార్డెన్స్ లో ఆదివారం జరిగిన ఒడిశా పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ రథయాత్ర కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ నగరం మినీ ఇండియా లాంటిదని,ఈ నగరంలో దేశంలోని అన్ని భాషల,మతాల, కులాల వారు స్వేచ్ఛగా జీవనం కొనసాగించే వాతావరణం ఉంటుందని, తెలంగాణ రాష్ట్రం లో ఎవరైనా ప్రశాంతతతో జీవనం కొనసాగించడానికి ఇక్కడి ప్రజలు కూడా సహకరించి, ఆదరిస్తారని, ఇక్కడి సంస్కృతులు కూడా గౌరవించి అందరితో కలిసి మెలసి జీవించాలని, ఒడిశా ప్రజల బాగోగులు కోసం నేను కూడా కృషి చేస్తానని తెలిపారు. జగన్నాథుని దేవాలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు విజ్ఞాపన పత్రం అందజేయడంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వంతో మాట్లాడి స్థలం ఇప్పించి, దేవాలయ నిర్మాణానికి అవసరమైన తన వంతు పాత్ర పోషిస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



అక్షర విజేత ఇల్లంతకుంట:

మండలములోని రేపాక గ్రామములో ఆదివారం ఉదయం యాదవ సంఘం అధ్యక్షుడు పొట్ల లింగం ఆధ్వర్యంలో చాలా ఘనంగా ముత్యాల పోచమ్మ తల్లి కి బోనాలు నిర్వహించారు, ఈసందర్భంగా గ్రామములోని పుర వీధుల గుండా డప్పు చప్పుళ్ళతో బోనాలను మహిళలు నెత్తిన పెట్టుకొని పోచమ్మ ఆలయం వరకు చేరుకుని పోచమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు పొట్ల లింగం మాట్లాడుతూ ఇప్పటికే వర్షాలు కురిసి చెరువులు కుంటలు నిండేవి కానీ ఇప్పటికే ఆలస్యం అయినది అని, ఆ వరుణ దేవుడు కరుణించి మా రైతులకు అందరికీ సకాలంలో వానలు పడి పాడి పంటలు బాగా పండాలని రైతులను ప్రతి ఒక్కరినీ ఆదుకుని సుఖ సంతోషలతో ఆయురారోగ్యాలు ఆ పోచమ్మ తల్లి చూడాలనే మా యాదవ సంఘం తరఫున బోనాలను నిర్వహించడం జరిగింది అని ఆయన మాట్లాడుతూ అన్నారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు తోడేటి కనుకయ్య,దుగ్యని మహేందర్,సీత మల్లయ్య,కోడిసేల చంద్రయ్యా,దుగ్యని కుంటయ్య,దుగ్యని రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఒమన్‌లో మరణించిన జనార్ధన్ మృతదేహం స్వగ్రామానికి రాక



అక్షర విజేత, ఏర్గట్ల :

ఏర్గట్ల మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన బక్కురి జనార్ధన్ 48 సంవత్సరాలు, పది రోజుల క్రితం వృత్తిలో భాగంగా ఒమన్ దేశంలో మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తుండగా వేగంగా వచ్చిన కారు ఢీ కొనడంతో జనార్ధన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు జనార్దన్ కుటుంబ సభ్యులు తెలిపారు. కంపెనీ, ఎన్ ఆర్ ఐ ల సహకారం తో జనార్ధన్ మృత దేహం నేడు స్వగ్రామానికి రానున్నట్లు తెలిపారు. జనార్ధన్ మృతి చెందిన వార్త తెలిసిన నుండి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. మృతునికి భార్య లలిత తో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జనార్దన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## 5.5 కోట్లతో నూతన బస్ స్టాప్ నిర్మాణం శంకుస్థాపన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**అక్షర విజేత , గణపురం:**

గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో 5.5 కోట్లతో నూతన బస్ స్టాప్ నిర్మాణం శంకుస్థాపన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మరియు రెవెన్యూ శాఖ మంత్రి,దుద్దిల శ్రీధర్ బాబు ఐటీ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి,కడియం కావ్య ఎంపీ వరంగల్,అయితే ప్రకాష్ రెడ్డి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఈ కార్యక్రమంనికివిచ్చేయుచున్నారు ..కాంగ్రెస్ పార్టీమాజీప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు ,అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన గణపురం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ కోరారు.

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

**ముత్యాల పోచమ్మ-నల్లపోచమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పణ**
**ఆకట్టుకున్న పోతరాజు నృత్యాలు**



**అక్షరవిజేత, పాపన్నపేట**

మండల కేంద్రమైన పాపన్నపేట లో ఆషాఢమాసం ఆదివారం సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ- నల్లపోచమ్మ అమ్మవార్లకు నిర్వహించిన బోనాల ఉత్సవం అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరిగింది. డప్పు వాయిద్యాల మోతలు, వేప కొమ్మలు,కుంకుమ,పసుపు, పూలు నైవేద్యంతో అందంగా అలంకరించిన బోనాలను భక్తిప్రపత్తులతో మహిళలు తలపై పెట్టుకొని గ్రామంలోని పురవీదుల గుండా బోనాల ఊరే గింపులతో ,శివసత్తుల శిగాలు, పోతరాజుల నృత్యాలతో బోనాల శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైనది. భక్తులు భక్తిశ్రద్దలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. అమ్మవార్లకు చీర, రవిక, గాజులు, ఓడిబియ్యం, కొబ్బరికాయలు సమర్పించారు. మున్నూరుకాపు కాపు సంఘం ఆధ్వర్యంలో నాయకులు టప్ప రాములు, ఆకుల శ్రీనివాస్, పోతేదార్ మల్లన్న,సుంకరి కిష్టయ్య,పి దుర్గాప్రసాద్,దోసని సంగమేశ్వర్,సుంకరి కిష్టయ్య, సాయిలు, శివయ్య, కిరణ్,బాగేశ్వర్, ఆంజనేయులు,ఆకులనారాయణ, సుధాకర్, సంగాయిపేట రవీందర్,ఆకుల రంగంపేట శ్రీనివాస్,ఆకుల భాస్కర్, ఆకుల దిలీప్, సభ్యులు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## చిగురుమామిడి లో వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ.

**అక్షర విజేత: చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం జిల్లా పరిషత్ నిధుల నుండి 12 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో కాంపౌండ్, గేటు, సిసి రోడ్డుకు 5 లక్షలు,ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడకు 3 లక్షలు, జెండా చౌరస్తా నుండి బొమ్మనపెల్లి రోడ్డుకు 4లక్షలతో పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. గతములో మంజూరు కాబడిన నిధులు పనులు పెండింగ్ లో ఉన్నందున పునః ప్రారంభంకు సహకరించిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమములో జెడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, గ్రామ అధ్యక్షులు వంగ కనకయ్య, ఉపాధ్యక్షులు కవ్వంపెల్లి సంజీవ్, నాయకులు జిల్లెల్ల ప్రసాద్, దుల్మిట్ట నరసింహ రెడ్డి, బెజ్జంకి అంజయ్య, మండల యువజన నాయకులు జిల్లేళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి దొడ్డా నారాయణరావు జీవితం అందరికీ స్ఫూర్తిదాయం

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**

**అక్షర విజేత గరిడేపల్లి**

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ దొడ్డ నారాయణరావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు

ఆదివారం గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు గానుగబండ కొండాయి గూడెం, గ్రామాలలో దొడ్డ నారాయణ రావు సంతాప సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 96 సంవత్సరాల జీవన ప్రయాణంలో ఏనాడు కూడా విలువలకు తిలోదాకాలు ఇవ్వకుండా, నిబద్ధతతో, నిజాయితీతో, క్రమశిక్షణతో ఉన్నారని ఆయన అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయటమే కాకుండా, నైజాం నవాబ్ నుండి తెలంగాణను విముక్తి చేయాలనే లక్ష్యంతో సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో , ప్రత్యక్షంగా ఆయుధం ధరించి పోరాటం చేసినాడని, మరియు అజ్ఞాత జీవితాన్ని గడపడమే కాకుండా, జైలు జీవితాన్ని కూడా పేద ప్రజల విముక్తి కోసం గడిపినాడని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట విరమణ అనంతరం,పార్టీ ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనాలని నిర్ణయించిన తర్వాత, గ్రామ పంచాయతీ సర్పంచ్ గా 26 సంవత్సరాలు పనిచేయటమే గాక,మండల పరిషత్ అధ్యక్షులుగా రెండుసార్లు సింగిల్ విండో చైర్మన్గా, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్గా సిపిఐ పార్టీ తరఫున గెలిచి పేద ప్రజలకు సేవ చేసినాడని, పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి దొడ్డ నారాయణరావు ఇన్ని పదవులను అలంకరించినా, సుదీర్ఘకాలం ప్రజా ప్రతినిధిగా పనిచేసినా, ఏనాడు కూడా ఆయనపై ఏ రకమైన అవినీతి ఆరోపణలు రాకుండా పనిచేసిన గొప్ప వ్యక్తి ఆయనని, ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని, వారు తన చివరి శ్వాస వరకు కూడా ఎర్రజెండా నీడలో కొనసాగినారని,వారు చూపిన మార్గంలో మనం ప్రయాణించి ఆర్థిక అసమానతలు లేని సమ సమాజం నిర్మించటానికి మన అందరం కృషి చేయాలని, ఇదే వారికి మనం అర్పించే ఘనమైన నివాళిని అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు,ప్రధాని సైదులు, పం గ గోవిందు,షేక్ నభి సాబ్, పీర్ సాబ్, గోధుమల నాగాచారి, ఈశ్వర చారి, హిమాంబి, బక్కమ్మ, పీరాంబి, అనసూయ,తదితరులు పాల్గొన్నారు.



## నవాబుపేటలో మంచి నీటి సమస్య

**త్వరగా పరిష్కరించాలని కోరుతున్న గ్రామస్తులు**



**అక్షర విజేత:చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేటలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు.గ్రామంలో గత నెల రోజులుగా 10,11,12 వార్డులలో ఇదే పరిస్థితి ఏర్పడిందని,గ్రామ పంచాయతీ నల్లా నీళ్ల ఎప్పుడు వేస్తారో రోజుల తరబడి ఎదురు చూసే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు తెలిపారు.ఇక మిషన్ భగీరథ ద్వారా గ్రామానికి వచ్చే నీటి సరఫరా గురించి దేవుడెరుగునని,గ్రామానికి రెండు గ్రామ పంచాయతీ మంచి నీటి బావులు ఉన్నప్పటికీ ఒక బావిలో నీరు అందక వార్డులకు నీటి సరఫరా కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మరో బావిలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ నిరూపయోగంగా ఉందని సమస్యపై గతంలో ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు.వార్డుల ప్రజలు తాగునీటి కోసం బోర్లను ఆశ్రయించి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని వార్డులలోని బోర్లలో నీరు అడుగంటి పోయి సమస్య అలాగే ఉందని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.నీటి సమస్య పరిష్కరించాలని పలుమార్లు అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**అక్షర విజేత: చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా

చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో ఇటీవల మరణించిన తమ్మిశెట్టి రాములు కుటుంబానికి చిన్న నాటి స్నేహితులు 1996-97 %బూాజ% బ్యాచ్ ఆదివారం రోజు రేకొండ లోని రాములు స్వగృహంలో తన కుటుంబ సభ్యులను కలిసి 61,700- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. రాములు కుటుంబానికి ఎల్లవేళలా తాము అండగా ఉంటామని మనో ధైర్యాన్ని అందించారు.

## జూలై 27న హైదరాబాదులో జరిగే పి.వై.ఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

**పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్ ఎన్ వి రాకేష్.**



**అక్షర విజేత ఖమ్మం:ు**

జూలై 27న హైదరాబాద్ విద్యానగర్ మార్క్స్ భవన్ లో జరిగే ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని యువతకు పి.వై.ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్, ఎన్ వి రాకేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం సంఘం జిల్లా కమిటీ సమా వేశం జరిగింది. ఈ కౌన్సిల్ కి ప్రధాన వక్తగా కేంద్ర సమాచార మాజీ కమీషనర్ మాడభూషి శ్రీధర్ మరియు పి వై ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం హన్వేష్ ప్రస్తుత రాష్ట్ర అధ్యక్ష కార్యద ర్శులు కెఎస్ ప్రదీప్ వి అజయ్ హాజరవుతారని తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో డ్రగ్స్, గంజాయి సేవిస్తూ తమ జీవితాలను కోల్పోతున్నారని, ప్రభుత్వం పట్టీ పట్టనట్లు ఉందని అన్నారు. కల్తీ కల్లు యదేచ్ఛగా అమ్ముతున్నా, ప్రభుత్వం అబ్కారీ అధికార యంత్రాంగం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. బెల్ట్ షాపులు, కల్తీ కల్లు దుకాణాలు మూసివేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని యువత సమస్యపై బలమైన ఉద్యమాలు చేపట్టేందుకు ఈనెల 27న హైదరాబాదులో జరిగే పి వై ఎల్ రాష్ట్ర జనరల్ కేన్సిల్ జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల భరత్, ఉపాధ్యక్షుడు సిహెచ్ ధరణ్ కృష్ణ, కోశాధికారి తోట రమేష్ నాయకులు ఇస్లావత్ రమేష్,గోడ్డెటి అశోక్ పాల్గొన్నారు.

## చిలకలగూడలో బోనాల జాతర ఉత్సాహంగా దత్తాత్రేయ నివాసంలో ప్రత్యేక ఆహ్వానం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ఆషాఢ మాసం సందర్భంగా చిలకలగూడ , పార్సిగుట్ట ప్రాంతాలలో బోనాల జాతర ఘనంగా నిర్వహించబడింది. కట్ట మైసమ్మ దేవాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో చేరి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆధ్యాత్మికతతో కూడిన ఈ పండుగ వాతావరణం ఉత్సాహంగా మార్చింది. అలాగే ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేత బండా రు దత్తాత్రేయ తన నివాసంలో బోనాల పండుగను పురస్కరించుకుని ప్రత్యేకంగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. దత్తాత్రేయకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. బోనాల ఉత్సవంలో బీజేపీ సీతాఫలమండి డివిజన్ ప్రెసిడెంట్ ఈ.వి. నరేష్ పాల్గొన్నారు. బోనాల నిర్వహణలో భాగంగా స్థానిక నాయకులు సమన్వయం చేసారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మేకల సారంగపాణి, కంది నాగేశ్వర్ రెడ్డి, కనకట్ల హరి, ప్రభు, గుప్తా భాస్కర్, గిరి, అంబాల రాజేశ్వరరావు, చోట ప్రభువు, మూట గణేష్, ప్రతాప్, రాకేష్ పాల్గొన్నారు.

